లెటర్ సిరీస్-3

మౌలిక అంశాలు

ఆంగ్ల అక్షరాలు–26. వీటిలో A, E, I, O, U అనే 5 అక్షరాలు అచ్చులు (Vowels), మిగిలిన 21 అక్షరాలు హల్లులు (Consonants).

ఆంగ్ల అక్షరమాలలో ఆయా అక్షరాల క్రమసంఖ్య లేదా స్థాన విలువ (Serial number or positional value)లను గుర్తించగలగాలి. అంటే...

A-1, B-2, C-3, D-4, ... X-24, Y-25, Z-26. అదే విధంగా వ్యతిరేక దిశలో ఆయా అక్షరాల క్రమసంఖ్యలను గుర్తించగలగాలి. అంటే...

A-26, B-25, C-24, D-23, ..X-3, Y-2, Z-1

వ్యతిరేక దిశలో ఒక అక్షరం క్రమ సంఖ్య = 27– ముందు నుంచి ఆ అక్షరం క్రమ సంఖ్య.

ఉదా: వ్యతిరేక దిశలో 'E' క్రమ సంఖ్య.

= 27 – 5 = 22;

వ్యతిరేక దిశలో 'C' క్రమ సంఖ్య = 27 – 3 = 24

ఉదా: ఆంగ్ల అక్షరమాలలో ఎన్ని అక్షరాలకు అద్దంలోని ప్రతిబింబాలు కూడా అవే అక్షరాలుగా ఉంటాయి?

ఎ) 9 బి) 10 సి) 11 డి) 12


(సివిల్స్– ప్రిలిమ్స్ 2009)

సమాధానం: A, H, I, M, O, T, U, V, W, X అనే '10' అక్షరాలకు అద్దంలోని ప్రతిబింబాలు కూడా అవే అక్షరాలుగా ఉంటాయి.

∴ సమాధానం: బి

ఉదా: D, G, J, M, ——, S.

సమాధానం: అక్షరాల శ్రేణిలో ప్రధానంగా వరుస అక్షరాల క్రమ సంఖ్యల మధ్య భేదాన్ని గమనించాలి.




అంటే ఒక అక్షరం నుంచి మూడు స్థానాలు ముందుకు వెళ్తే శ్రేణిలోని తర్వాత అక్షరం వస్తుంది.

∴ సమాధానం: P ('M' నుంచి మూడు స్థానాలు ముందుకు వెళ్తే (N, O, P) 'P' వస్తుంది)

ఉదా: W, R, M, H, C, ——


సమాధానం:



అంటే ఒక అక్షరం నుంచి 5 స్థానాలు వెనక్కి వెళ్తే శ్రేణిలోని తర్వాత అక్షరం వస్తుంది. కాబట్టి 'C' నుంచి '5' స్థానాలు వెనక్కి వెళ్తే (B, A, Z, Y, X) 'X' వస్తుంది. కాబట్టి సమాధానం: X

ఉదా: B, D, G, K, ——, V.

సమాధానం:



అంటే ఒక అక్షరం నుంచి వరుసగా 2, 3, 4, 5, 6 స్థానాలు ముందుకు వెళ్తే తర్వాత అక్షరాలు వస్తాయి.

∴ సమాధానం: P


ఉదా: AN, BO, CP, DQ, ——

సమాధానం: ప్రతి పదంలోని మొదటి అక్షరాలు (A, B, C, D) వరుసగా ఉన్నాయి. అలాగే రెండో అక్షరాలు (N, O, P, Q) కూడా వరుసగా ఉన్నాయి.

∴ సమాధానం: ER

ఉదా: LMN, NOL, PQJ, ——


సమాధానం: వరుస పదాల్లోని ఆయా అక్షరాల క్రమ సంఖ్యల మధ్య భేదాలను గమనిస్తే...



∴ సమాధానం: RSH

ఉదా: NLK, JHG, ——, BZY.


సమాధానం: వరుస పదాల్లోని ఆయా అక్షరాల క్రమసంఖ్యల మధ్య భేదాలను గమనిస్తే...



∴ సమాధానం: **FDC**

ఉదా: NLK, JHG, ——, YWV

సమాధానం:



∴ సమాధానం: **ECB**

ఉదా: AZBY, CXDW, ——, GTHS

(గ్రూప్–I, మెయిన్స్ మోడల్ పేపర్–2008)

సమాధానం:

ఈ ప్రశ్నను పై రెండు ప్రశ్నలు సాధించిన విధంగా ఆయా అక్షరాల క్రమ సంఖ్యల మధ్య భేదాలు గుర్తించి సాధించవచ్చు. (లేదా)

వరుస పదాల్లోని మొదటి, మూడో అక్షరాలు– A, B, C, D, –, –, G, H వరుసగా ఉన్నాయి. కాబట్టి ఖాళీల్లో E, Fలు రావాలి. అలాగే రెండో, నాల్గో అక్షరాలను వ్యతిరేక దిశలో గమనిస్తే...


S, T, –, –, W, X, Y, Zలు కూడా వరుసగా ఉన్నాయి. కాబట్టి ఖాళీ స్థానాల్లో U, Vలు వస్తాయి.

కాబట్టి సమాధానం: EVFU

ఉదా: NAOB, PCQD, ——, TGUH

(గ్రూప్–1,మెయిన్స్ 2008)


సమాధానం: ఈ ప్రశ్నపై ప్రశ్నలాంటిదే. పై ప్రశ్నను సాధించిన విధంగా సాధించొచ్చు లేదా ఆయా అక్షరాల క్రమసంఖ్యల మధ్య భేదాలు గుర్తించి సాధించొచ్చు.



∴ సమాధానం: **RESF**

ఉదా: BDFH, EHKJ, ——, KPUN, NTZP

సమాధానం: ఆయా అక్షరాల క్రమ సంఖ్యల మధ్య భేదాలను గమనిస్తే....



∴ సమాధానం: HLPL

ఉదా: A, B, D, H, ——

సమాధానం: ఆయా అక్షరాల క్రమసంఖ్యలు 1, 2, 4, 8. కాబట్టి తర్వాత అక్షరం క్రమసంఖ్య 16. 16వ అక్షరం 'P'

∴ సమాధానం: **P**

ఉదా: X, L, F, ——.

సమాధానం: ఆయా అక్షరాల క్రమసంఖ్యలు .. 24, 12, 6. కాబట్టి తర్వాత అక్షరం క్రమసంఖ్య = 6/2 = 3.

3వ అక్షరం 'C' ∴ సమాధానం: సి

ఉదా: A, D, I, P, ——

సమాధానం: ఆయా అక్షరాల క్రమసంఖ్యలు.. 1, 4, 9, 16 ఇవి వరుస సహజ సంఖ్యల వర్గాలు. కాబట్టి తర్వాత క్రమసంఖ్య = 5^2 = 25; 25వ అక్షరం Y.

∴ సమాధానం: Y


ఉదా:

కింది వరుసలో తప్పిపోయిన అక్షరాలు కనుక్కోండి.

DIL, GLO, JOR, ——

ఎ) XAD బి) GJM

సి) MRU డి) PSV



తర్వాత MRU రావాలి. ∴ **సమాధానం:** సి

ఉదా: కింది వాటిలో భిన్నమైందేదో కనుక్కోండి.

(గ్రూప్-I, 2002)

ఎ) FJQP బి) CGON

సి) HLTS డి) LPXW

సమాధానం: ప్రతి పదంలోని వరుస అక్షరాల క్రమసంఖ్యల మధ్య భేదాలను గమనిస్తే...

$F \xrightarrow{+4} J \xrightarrow{+7} Q \xrightarrow{-1} P$

$C \xrightarrow{+4} G \xrightarrow{+8} O \xrightarrow{-1} N$

$H \xrightarrow{+4} L \xrightarrow{+8} T \xrightarrow{-1} S$

$L \xrightarrow{+4} P \xrightarrow{+8} X \xrightarrow{-1} W$

కాబట్టి సమాధానం: ఎ

ఉదా: కింది ప్రశ్నార్థక స్థానంలో ఉండాల్సిన అక్షరం ఏది?

$\frac{C}{G}, \frac{M}{R}, \frac{D}{J}, \frac{O}{?}$

ఎ) V బి) S సి) T డి) M

(గ్రూప్-I ప్రిలిమ్స్, 2002)

సమాధానం: అక్షరాల క్రమ సంఖ్యల మధ్య భేదాలను గమనిస్తే...

$C \xrightarrow{+4} G, \quad M \xrightarrow{+5} R, \quad D \xrightarrow{+6} J$

కాబట్టి 'O' నుంచి 7 స్థానాలు ముందుకు వెళ్లాలి. అంటే $O \xrightarrow{+7} V$

∴ **సమాధానం:** ఎ

ఉదా: I, X , J, W, K, V, L---

ఇచ్చిన మిశ్రమ శ్రేణిలో ఇమిడి ఉన్న రెండు శ్రేణులను వేర్వేరుగా రాస్తే...

i) I, J, K, L ii) X, W, V, ——

రెండో శ్రేణిలో అక్షరాలను వ్యతిరేక దిశలో రాశారు.

∴ **సమాధానం:** U

ఉదా: B, F, J, P, ——

సమాధానం: ఈ అక్షరాలన్నీ అచ్చుల తర్వాత వెంటనే వచ్చే అక్షరాలు. అంటే..

$A \xrightarrow{+1} B, \ E \xrightarrow{+1} F, \ I \xrightarrow{+1} J, \ O \xrightarrow{+1} P$

కాబట్టి తర్వాత అక్షరం $U \xrightarrow{+1} V$

∴ సమాధానం: V

ఉదా: Z, D, H, ——, T

సమాధానం: ఈ అక్షరాలన్నీ అచ్చులకు వెంటనే ముందుండే అక్షరాలు. అంటే..

$A \xrightarrow{-1} Z,\ E \xrightarrow{-1} D,\ I \xrightarrow{-1} H,\ U \xrightarrow{-1} T$

కాబట్టి సమాధానం $O \xrightarrow{-1} N$

∴ సమాధానం: N

ఉదా: O, T, T, F, F, ——, S

సమాధానం: ఈ అక్షరాలన్నీ One, Two, Three, Four, Five, Six, Seven అనే పదాల్లోని మొదటి అక్షరాలు.

∴ సమాధానం: S

ఉదా: S, M, T, W, T, ——, S

సమాధానం: ఈ అక్షరాలన్నీ Sunday, Monday, Tuesday, Wednesday, Thursday, Firday, Saturdayల్లోని మొదటి అక్షరాలు.


∴ సమాధానం: F

ఉదా: J, F, M, A, M, ——, J.

సమాధానం: ఈ అక్షరాలన్నీ January, February, March, April, May, June, July పదాల్లోని మొదటి అక్షరాలు.

∴ సమాధానం: J

ఉదా: A, CD, GHI, ——, UVWXY



∴ సమాధానం: MNOP

ఉదా: కింది వాటిలో భిన్నమైందేది? (గ్రూప్-I ప్రిలిమ్స్, 2003)

ఎ) DGJM బి) TWZ

సి) FHKN డి) XADG

సమాధానం: ప్రతి పదంలోని వరుస అక్షరాల క్రమసంఖ్యల మధ్య భేదాలను గమనిస్తే..

$D \xrightarrow{+3} G \xrightarrow{+3} J \xrightarrow{+3} M$

$Q \xrightarrow{+3} T \xrightarrow{+3} W \xrightarrow{+3} Z$

$F \xrightarrow{+2} H \xrightarrow{+3} K \xrightarrow{+3} N$

$X \xrightarrow{+3} A \xrightarrow{+3} D \xrightarrow{+3} G$

∴ సమాధానం: సి